

మందమర్రి : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, విప్ బాల్క సుమన్



మంచిర్యాలటౌన్ : పాతమంచిర్యాలలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

# వాడవాడలా బీఆర్ఎస్ జెండలే..

ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థులు కోవ లక్ష్మి, కోనేరు కోనప్ప, నడిపెల్లి దివాకర్‌రావు, బాల్క సుమన్, దుర్గం చిన్నయ్యతో పాటు వారి కుటుంబ సభ్యులు, శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహించారు. పల్లెలు, పట్టణాల్లో విస్తృతంగా పర్యటించగా, ప్రజలు ఘన స్వాగతం పలికారు. సభలు, సమావేశాలు నిర్వహించడమేగాక రోడ్‌షోలు నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు, మ్యానిఫెస్టో గురించి వివరించి ఓట్లు అభ్యర్థించారు. సమైక్య పాలనలో ఎట్లున్న తెలంగాణ.. ఇప్పుడు ఎట్లయ్యిందో గుర్తించాలని, మోసపోతే గోసపడుతామని, ఆలోచించి మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఇక పలుచోట్ల ఆయా పార్టీల కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు.

- ఎటు చూసినా గులాబీమయం
- విస్తృతంగా పర్యటిస్తున్న అభ్యర్థులు, కుటుంబ సభ్యులు
- కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి
- చేరికలతో పెరుగుతున్న మద్దతు



జైపూర్ : బెజ్జాలలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న మాజీ మంత్రి బోడ జనార్దన్



మంచిర్యాలటౌన్ : వికాస్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ పల్లపు సాయిభార్గవి



బెల్లంపల్లి : 21వ వార్డులో మ్యానిఫెస్టోను వివరిస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య సతీమణి జయతార, కూతురు, కౌన్సిలర్ బడికెల కమల



ఆసిఫాబాద్ టౌన్ : గుండి గ్రామానికి చెందిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న కోవలక్ష్మి



కాగజ్‌నగర్ : పట్టణంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప సతీమణి రమాదేవి



దండేపల్లి : ధర్మరావుపేటలో మ్యానిఫెస్టో వివరిస్తున్న విజిత్‌రావు



బెజ్జూర్ : మండల కేంద్రంలోని వారసంతలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చెన్నూర్‌లో ప్రచారంలో భాగంగా నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు